23న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కాకినాడ

పెరుగుతున్న కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు అదుపులో ఉంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఒకపక్క సామాన్య కార్మికుల కష్టజీవుల ఆదాయాలు అంతంతమాత్రంగా ఉంటే మరోపక్క కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఏ కూరగాయ కొందామన్నా కేజీ రూ.100గా ఉందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు కూడా రోజురోజుకి పెరుగుతున్నాయన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొని తమ నిరసనను తెలియచేయాలని కోరారు.

తోట చూపు.. జనసేన వైపు?

- పావులు కదుపుతున్న 'సామినేని'
- నియోజకవర్గంలో ఆసక్తికర చర్చ

ప్రజాశక్తి-రామచంద్రపురం

తన అవసరాలకు అనుగుణంగా వేగంగా పార్టీలు మారే ఎంఎల్‌ఎగా పేరుగాంచిన తోట త్రిమూర్తులు ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో జనసేన పార్టీ వైపు చూస్తున్నారని నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. రామచంద్రపురం నియోజకవర్గంలో 1994లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన తోట త్రిమూర్తులు ఆ తర్వాత చంద్రబాబు హయాంలో ఉన్న టిడిపిలో చేరిపోయారు. అప్పటినుంచి అధికార పార్టీలో చలాయిస్తూ తిరిగి 1999 ఎన్నికల్లోను ఆయన టిడిపి ఎంఎల్‌ఎగా రెండోసారి గెలుపొందారు. అనంతరం 2004లో పిల్లి సుభాష్ చంద్రబోస్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. అదే సమయంలో టిడిపికి రాజీనామా చేసి 2008లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో ఆయన చేరారు. 2009లో జరిగిన ఎన్నికల్లో ఆయన ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత మారిన పరిణామాల్లో ఆయన చిరంజీవి పార్టీ కాంగ్రెస్లో విలీనం చేయడంతో కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎగా గెలుపొందారు. రెండేళ్లపాటు కాంగ్రెస్ ఎంఎల్‌ఎగా కొనసాగిన తోట త్రిమూర్తులు 2014 ఎన్నికల్లో తిరిగి టిడిపి గూటికి చేరుకున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ చేతిలో ఎంఎల్‌ఎ త్రిమూర్తులు ఓడిపోయారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో రాజకీయాలు చేస్తూ చలామణి అయ్యే త్రిమూర్తులు ఏడాది తిరగకుండానే తన వియ్యంకుడు అన్నగారైన జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ సామినేని ఉదయభాను సహకారంతో ఆయన వైసిపిలో చేరారు. పార్టీలో చురుకైన పాత్ర పోషించడంతో వైసిపి ఆయనను విధాన సభకు ఎంఎల్‌సిగా ఎంపిక చేసింది. ప్రస్తుతం వైసిపి అధికారం కోల్పోవడంతో సామినేని ఉదయభాను ఆ పార్టీని వీడి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని జనసేన పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. వైసిపిలో చక్రం తిప్పి తోట త్రిమూర్తులు వెంట నిలచిన ఉదయభాను తాను ముందుగా జనసేన పార్టీలోకి వెళ్లి అటు పిమ్మట తోట త్రిమూర్తులకు లైన్ క్లియర్ చేస్తారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో కొనసాగుతున్న జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పైన గత ఎన్నికల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన తోట త్రిమూర్తులు ఆ పార్టీలో చేరటం జనసేన పార్టీ నాయకులకు మింగుడు పడని విషయంగా తెలుస్తోంది. అయితే 2019 ఎన్నికల్లో జగన్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన త్రిమూర్తులును ఆ తర్వాత తన రాజకీయ చతురతతో జగన్ను ఒప్పించి పార్టీలో చేరేలా కృషి చేశారు. అదేవిధంగా మళ్లీ కొనసాగించి పవన్ కళ్యాణ్ ని కూడా ఒప్పించి తోట త్రిమూర్తుల లాంటి నాయకుడు ఉంటే జనసేన పార్టీ బలోపేతం అవుతుందని సంకేతంతో ఆ పార్టీలో చేరేందుకు ఆయన తన వంతు కృషి చేస్తారని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే టిడిపి, కాంగ్రెస్ పార్టీ, ప్రజారాజ్యం పార్టీ, వైసిపిలో పనిచేసిన తోట త్రిమూర్తులు జనసేన పార్టీలో చేరితే ఒక బిజెపి తప్ప అన్ని పార్టీల్లోనూ ఆయన పనిచేసినట్టు అవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు వైసిపిని వీడి టిడిపి, జనసేన పార్టీలో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో ఉదయభాను వైసిపికి రాజీనామా చేసి జనసేనలో చేరుతున్న నేపథ్యంలో ఇక త్రిమూర్తులు పార్టీలో చేరిక లాంఛనమే అంటూ పలువురు అంచనా వేస్తున్నారు. విజయదశమికి దీనిపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

తోట త్రిమూర్తులు

సన్నాహక సమావేశంలో చర్చిస్తున్న కేంద్ర కార్మిక సంఘాల నాయకులు

విశాఖ ఉక్కును రక్షించాలి

ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి
కేంద్ర కార్మిక సంఘాల సమావేశం డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ అధ్యక్షతన కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పు ఆదినారాయణ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లూరి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎం.చేయిస్ మాట్లాడారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రయివేటీకరించడానికి మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రయివేటీకరణ ఆపాలని 1,315 రోజులుగా విశాఖ నగరంలోనే, రాష్ట్రంలోనూ పోరాటం సాగిస్తున్నా పట్టించు కోవట్లేదన్నారు. ఫ్యాక్టరీని ప్రయివేటీకరణ చేయడానికే కేంద్రం కంకణం కట్టుకున్నట్లుగా వ్యవహరిస్తుందన్నారు. మూడు బ్లాస్ట్ ఫర్నేస్లలో రెండింటిని మూసేసి, ఉద్యోగులను వెళ్లగొట్టేపనిలో పడిందన్నారు వీఆర్‌ఎస్, డిప్యూటేషన్ పేరుతో వేలాది మందిని బయటికి నెట్టే ప్రక్రియ ప్రారంభించిందన్నారు. పక్కన ఉన్న గంగవరం పోర్టు నుంచి కోట్ల ఉన్నా కొద్ది నిల్వ ఉన్న కోకింగ్ కోల్ ఫ్యాక్టరీకి చేరకుండా అడ్డుకుంటున్నారు. ప్రయివేటు ఉక్కు ఫ్యాక్టరీలకే సొంత గనులు కేటాయించినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాభాల బాటలో నడుస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి మాత్రం నేటికీ సొంత గనులు కేటాయించలేదన్నారు. మూడోసారి మోడీ అధికారంలోకి వచ్చాక ప్రయివేటీకరణను వేగవంతం చేసిందన్నారు. దీన్ని అడ్డుకోవాలని రాష్ట్రంలో ఉన్న ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, మేధావులతో అక్టోబర్ 2న హెడ్ పోస్టాఫీసు వద్ద, 3, 4 తేదీల్లో కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు చేపడుతున్నామన్నారు. ప్రయివేటీకరణను నిలుపుదల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం కె.పవన్‌కళ్యాణ్ చొరవ తీసుకోవాలన్నారు. ట్రేడ్ యూనియన్ల ప్రతినిధి వర్గాన్ని పీఎం వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో వివిధ కేంద్ర కార్మిక సంఘాలకు చెందిన నాయకులు చెక్కల రాజ్‌కుమార్, మలకా వెంకటరమణ, పలివెల వీరబాబు, కుంచె చిన్నా, కె.వీరబాబు, వి.సాయి, నరసరాజు, తోకల అన్నవరం, జి.రామయ్య, గంటా బాలరాజు, అప్పారెడ్డి పాల్గొన్నారు.

గురజాడకు ఘన నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షాన్ మోహన్ డిఆర్‌ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్‌తో కలిసి గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు, కన్యాశుల్కం, మూఢనమ్మకాలు వంటి దురాచా రాలను నిర్మూలించేందుకు గురజాడ వెంకట అప్పారావు విశేష కృషి చేశారని కొనియాడారు. రచయితగా, సాహితీకారుడిగా, హేతువాదిగా, అభ్యుదయ కవిగా, సంఘసంస్కర్తగా ఆయన చేసిన రచనలు నేటికీ ప్రజల మన్ననలు పొందుతున్నాయని ఆయన తెలిపారు. గొప్ప సంఘసంస్కర్తగా గురజాడ అప్పారావు సమాజానికి చేసిన సేవలను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ రామ్మోహన్‌రావు, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. పెద్దాపురంలోని స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో హెచ్‌ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో గురజాడ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ నూకరాజు, వి.రమణ, జివివి.సత్యనారాయణ, టి.త్రిమూర్తులు, బి.నాగమణి, వి.సుబ్రహ్మణ్యం, టి రేవతి పాల్గొన్నారు.

గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ఆదిత్యలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఏడాది సెప్టెంబర్ 21న ఐక్యరాజ్యసమితి దేశాలన్నీ ప్రపంచ శాంతి దినోత్సవాన్ని నిర్వహిస్తాయని అన్నారు. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాయుడు మాట్లాడుతూ ఏ దేశమైనా అభివృద్ధి పథంలో నడవాలంటే శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. అనంతరం పావురాలు, తెల్ల బెలూన్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, గౌరీప్రియ, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆపరేటింగ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టాలపై రైళ్ల రాకపోకలు సాగించే సమయంలో ట్రాక్ ఆపరేటింగ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానిక రైల్వేస్టేషన్ మేనేజర్ కె.రమేష్ సూచించారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్ పరిధిలో పనిచేసే ఆపరేటింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైళ్ల రాకపోకల సమయంలో ఒక లైన్ నుంచి వేరొక లైన్‌కు మార్చేటప్పుడు పాయింట్‌లలో వచ్చే ఇబ్బందులను ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం : మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

పిఠాపురం నియోజక వర్గాన్ని ఒక పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రికందుల దుర్గేష్ అన్నారు. శనివారం సాయంత్రం ఉప్పాడలో హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్మి స్తున్న. హోటల్ మేనేజ్‌మెంట్ కళాశా లను ఎంపీ తంగళ్ళ ఉదయ శ్రీనివాస్, పిఠాపురం నియోజవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ఆయన పరిశీలించారు. తొలుత కాకినాడ లైట్ హౌస్ బీచ్ రోడ్డును పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను గెలిపించు కోవడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. తీర ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడమే కాకుండా నియోజకవర్గాన్ని దేశంలోనే గర్వించదగ్గ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఈ కళాశాలను అతి త్వరలోనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుం టామని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాలు వైసిపి నిర్లక్ష్యం, కోర్టులో ఉండటం వల్ల హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం పూర్తియితే సుమారు 300 మంది విద్యార్థులు విద్యను అభ్యసించవచ్చునని అన్నారు. స్థానిక మత్స్యకారులు వేట నిషేధ సమయంలో రావలసిన సొమ్ములు రాలేదని విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వేట నిషేధ డబ్బులను వచ్చే లా కృషి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాస్, టి.వెంకటేశ్వరరావు, వాద్రి ధనబాబు, సాన నాగు, పుచ్చల బాబి, టిడిపి నాయకులు చోడిపల్లి ప్రసాద్, సూరాడ రాజు, రాచపల్లి సనపయ్య పాల్గొన్నారు.

నాయకులతో కరచాలనం చేస్తున్న మంత్రి దుర్గేష్

ప్రసాదం తయారీ విభాగం రికార్డుల తనిఖీ

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ప్రసాదం తయారీకి వినియోగించే నెయ్యి సప్లయికి సంబంధించిన రికార్డులను ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ పరిశీలించారు శనివారం కొండపైకి విచ్చేసిన ఎంఎల్‌ఎకు దేవస్థానం అధికారులు ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. పూజలు అనంతరం స్వామి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు. అనంతరం భూతాధి విభాగంలో ప్రసాదం తయారీకి కొనుగోలు చేసే నెయ్యి, ఇతర ముడి సరుకులు సంబంధించిన రికార్డులను పరిశీలించారు ప్రధానంగా వినియోగించే నెయ్యి ఎవరు సప్లయి చేస్తున్నారు? నిబంధనల మేరకు కొనుగోలు చేస్తున్నప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? అంటూ సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడరాదని హిందూ పవిత్రను కాపాడాలని సూచించారు. కాగా తిరుపతి లడ్డు తయారీలో గతంలో కల్తీ నెయ్యి వాడుతున్నారన్న ఆరోపణలు నేపథ్యంలో ఎంఎల్‌ఎ సత్యప్రభ తనిఖీలు చేయడం విధానం రత్నగిరిపై ప్రాధాన్యత సంతరించుకుంది.

అధికారులను ప్రశ్నిస్తున్న ఎంఎల్‌ఎ

ఆలయానికి రూ.2.51 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ రూపాల్లో రూ.2.51 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.1,15,710, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,06,992, కేశఖండన ద్వారా రూ.6,640, తులాభారం ద్వారా రూ.550, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.22,095 వెరసి రూ.2,51,987 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న సేవకులు

నగరంలో పడకేసిన పారిశుధ్యం

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలో 50 శాతం పారిశుధ్యం పడకేసిందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. కూటమి ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చాక చెత్త పన్ను వసూలు మాత్రమే నిలిపివేశారని అన్నారు. చెత్తను తరలించేందుకు అవుతున్న రవాణా, ఖర్చులు, జీతాలకు రూ.50 లక్షల వరకూ ఖర్చువుతుందని, ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్‌కు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే నిధులు నిలిచిపోవడంతో నగరంలో రాత్రి పూట చెత్త తరలింపు ప్రక్రియ జరగడం లేదన్నారు. పగటి వేళల్లో 50 శాతం చెత్తను మాత్రమే తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో సంపూర్ణంగా చెత్తను తరలించే ప్రక్రియ జరగాలన్నారు.

100 రోజుల పాలనలో కూటమి వైఫల్యం

ప్రజాశక్తి - జగ్గంపేట

కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనలో పూర్తిగా వైఫల్యం చెందిందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. పదవి కోసం చంద్రబాబు ఎంతకన్నా దిగజారతారని, ఆఖరికి తిరుపతి ప్రసాదాన్ని కూడా వదలడం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అటకెక్కించడం, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు అడ్డుకోకపోవడం, విజయవాడ వరదల నివారణ, పునరావస కల్పనలో ప్రభుత్వ వైఫల్యం వంటివే ఆయన మూడు నెలల్లో సాధించిన ఘనకార్యాలని ఎద్దేవా చేశారు. మూడు నెలల్లో వైఫల్యాలపై ప్రజల దృష్టిని మరల్చేందుకే తిరుపతి లడ్డు ప్రసాదం అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు.

సిసి రోడ్డు నిర్మాణాలకు భూమి పూజలో పాల్గొన్న ఎంపిపి

అభివృద్ధి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల పరిధిలోని పటవల, పోలేకుర్రు పంచాయతీల పరిధిలో మండల పరిషత్ నిధులు రూ.9 లక్షల తో నిర్మించే సిసి రోడ్డు పనులకు ఎంపిపి రాయుడు సునీత శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పటవల శివాలయం వద్ద రూ.5లక్షలతో, పోలేకుర్రు పంచాయతీ తోటపేట, గొల్లలపేట ప్రాంతాల్లో రూ.4 లక్షలతో సిసి రోడ్డు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్.గంగాధర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, జె.ప్రసాద్‌బాబు, వీరన్నయాదవ్, మూర్తి, పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మంత్రి దుర్గేష్

మంత్రి సమక్షంలో జనసేనలో చేరికలు

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయనకు జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు ఆధ్వర్యంలో జనసేన నాయకులు ,కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్దాపురం మండలం దివిలి గ్రామ ఉపసర్పంచ్ విజ్జపురెడ్డి రమేష్, వార్డు సభ్యులు రెడ్డి నాగబాబు మంత్రి దుర్గేష్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబ్జిరావు, సత్తిబాబు, శ్రీను, లక్ష్మణ్ దివాకర్,పార్థుడు, అంబటి రాంబాబు పాల్గొన్నారు.

ఒత్తిడి తగ్గించాలని సచివాలయ సిబ్బంది వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

విధి .నిర్వహణలో పని ఒత్తిడి తగ్గించాలని సచివాలయ సిబ్బంది ఎంపిడిఒ డి.శ్రీలలితను కోరారు. శనివారం గ్రామ సచివాలయాల సిబ్బంది ఎంపిడిఒను కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తమచే స్టిక్కర్లు అతికించడం, కరపత్రాలు పంపిణీ చేయించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఉదయం 5 గంటలకే పింఛన్లు పంపిణీ చేయాలనే ఆదేశాలు శారీరక, మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయని అన్నారు. గతంలో 50 ఇళ్లకు ఒక వలంటీర్ పింఛన్లు ఇచ్చేవారని, ప్రస్తుతం 100 మందికి పింఛన్ల పంపిణీతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ఫోన్లు ఇప్పించాలని, జాబ్ చార్ట్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ఎండి రెహమాన్, బి.ఉమారాణి, విఎస్.దేవి, వి.లోవరాజు, ఎ.సాయిరాం పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఉత్సాహంగా 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి - యంత్రాంగం

ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలంలో గజ్జనపూడి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని మురారి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. సర్పంచ్ కుక్కల ఆనంద్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ జాస్తి వసంత్ అధ్యక్షతన జరిగింది. కొబ్బరి మొక్కలు నాటారు. ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్ సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బిఎస్‌కె.రామన్, తహశీల్దార్ శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు. **సామర్లకోట** పట్టణంలోని 3వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. వంద రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల తోపాటు, రానున్న కాలంలో సూపర్ సిక్స్ అమలుకు సంబం ధించిన అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమంలో కూటమి నాయకులు తమ్మలపల్లి రామస్వామి, విత్తనాల వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య, తహశీల్దార్ చంద్రశేఖరరెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు. **కరప** మండలంలోని గొర్రిపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పంతం నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తగినీటి సమస్యకు పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడి 24 గంటల్లో వాకలపూడిలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసిన భూకబ్జా భూమిని స్వాధీనం చేసుకుని సంబంధిత లబ్ధిదారులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంత లక్ష్మి, పిల్లి సత్యనారాయణ మూర్తి, వాసిరెడ్డి ఏసుదాసు, కటకంశెట్టి వెంకట ప్రభాకర్, గండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని తిరుపతిలో సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి కె.సంజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొత్తెం వెంకటశ్రీనివాసరావు, లక్కరాజు స్వామి, మొయిళ్ళ రవి, పంచాయితీ కార్యదర్శి ఉగ్గు భార్గవ్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి నున్న శంకరనారాయణ, సచివాలయ కార్యదర్శి వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డి రెడ్డిబాబు, నడింపల్లి వినోద్, మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గంజా సూరిబాబు, సిహెచ్‌సి డైరెక్టర్ రోళ్ళ చక్రవర్తి, పెన్నాడ వేణు, పితాని హేమలత, సూరంపూడి కుమార్, బండారు దొరబాబు పాల్గొన్నారు.

సామర్లకోట సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ చిన రాజప్ప

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్, ఆర్‌ఆర్‌సి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత ప్రారంభించారు. 300 మంది విద్యార్థులతోపాటు, వారి తల్లిదండ్రులు వైద్య సేవలు పొందారు. కాకినాడకు చెందిన అంజు ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ లత ఆధ్వర్యంలో వైద్యులు వి.సూర్యనారాయణ, కె.ప్రదీప్, ఎస్.విద్యాసాగర్, కె.బాలస్వామి, జి.జయ, ఎం.చక్రధర్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి చెన్నారావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి, ఆర్ ఆర్ సి కన్వీనర్ ఎస్.కె మదీనా, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన 5 రోజుల శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీలో ఐటీ విభాగం ఆధ్వర్యంలో 'బిల్డ్‌బాక్స్ ఉపయోగించి గేమింగ్ డిజైన్' విధానంపై 5 రోజులపాటు జరిగిన శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గేమింగ్ రంగంలో వినియోగించే బిల్డ్‌బాక్స్ అనే సాధనంతో డిజైనింగ్ వినియోగించే పద్ధతి, వాటి అప్లికేషన్స్ డిజైన్ చేయించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎపిఎస్‌ఎస్‌డిసి సంస్థ ప్రతినిధి వై.రేవతి, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, డీన్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ ఎం.రాజబాబు, డాక్టర్ ఎ.లక్ష్మణ సిరిధర, పి. శివసత్యప్రసాద్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని బాలాజీ చెరువు సెంటర్లో ఈనెల 15న జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు త్రీ టౌన్ సిఐ కెవిఎస్.సత్యనారాయణ తెలిపారు. శనివారం స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయినవిల్లి మండలం వీరవల్లి పాలెం గ్రామానికి చెందిన మృతుడు ముద్రగడ ఈశ్వరదుర్గాప్రసాద్ సామర్లకోట మండలం జి మేడపాడు గ్రామానికి చెందిన కత్తుల దుర్గ అనే ఆమెతో నాలుగేళ్ల నుంచి వివాహేతర సంబంధం జరుపు తున్నాడు. సుమారు 45 రోజుల క్రితం కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఇంట్లోకి అద్దెకు దిగారు.కత్తుల దుర్గ తనకు తెలిసిన కొంతమంది మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం చేయించేదని, ఈ మధ్యకాలంలో మృతుడు దుర్గా ప్రసాద్ అవసరాలకు సరిపడా డబ్బులు ఇవ్వడం లేదని గొడవ పడేవారు. వ్యభిచారం చేస్తున్న విషయాన్ని దుర్గ భర్తకు చెప్తానని దుర్గప్రసాద్ బెదిరించేవాడు. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం సమయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ విషయాన్ని వరుసకు తమ్ముడయ్యే సామర్లకోట బ్రౌన్ పేటకు చెందిన కాకర నాగేశ్వరరావు ఫోన్ ద్వారా తెలిపింది. నాగేశ్వరరావు అతను స్నేహితుడు పార్ల రాంబాబు కలిసి వారు నివసిస్తున్న ఇంటికి వచ్చారు. అప్పటికే ఆ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మరో ఆడ, మగ వ్యక్తుల సహాయంతో ఈశ్వర్ దుర్గాప్రసాద్ యొక్క కాళ్లు చేతులను కట్టేసి ఈ ఐదుగురు ముద్దాయిలు హతమార్చారు. మృతదేహాన్ని ఇంటి వెనుక బాత్రూం వద్ద పడేసి అక్కడి నుంచి వారు పరార్ అయ్యారు. ఈ కేసుపై పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి శుక్రవారం కాకినాడ మెక్లారిన్ స్కూల్ దగ్గర స్కూల్ బిల్డింగ్‌లో ముద్దాయిలైన కత్తుల దుర్గ, కాకర నాగేశ్వరరావు, పార్ల రాంబాబులను అరెస్టు చేసినట్లు చెప్పారు. మరో ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. వీరిని అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐలు ఎం.సాగర్ బాబు, పివిసి.స్వామినాయుడు, ఇతర పోలీసు సిబ్బందిని డిఎస్‌పి రఘువీర్ విష్ణు అభినందించారని తెలిపారు. ముద్దాయిలను కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

మహిళ మృతదేహం గుర్తింపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

క్రాప చింతలపూడి గ్రామానికి చెందిన బయ్యవరపు నాగసాయి (56) మృతదేహం శనివారం మురమళ్ళ వద్ద గోదావరి నది పాయలో లభ్యమైనది. మండలంలో ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని క్రాప చింతలపూడికి చెందిన నాగసాయి గురువారం అదృశ్యం అయింది. ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టగా కర్రివానిరేవు పెన్నాడ వారి పాలెం సమీపంలో గోదావరి నదిలో ఆమె మతదేహం తేలియాడడం గుర్తించారు. మతురాలు మనవడు పెన్నాడ తేజ సాయి సంతోష్ ఫిర్యాదు మేరకు స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ జి.భైరవ స్వామి కేసు నమోదు చేశారు. మృతదేహానికి ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పంచనామా నిర్వహించారు.

రాక్ సిరామిక్స్ సిబ్బంది శ్రమదానం

ప్రజాశక్తి - సామర్లకోట

పర్యావరణ హితం కోరుతూ స్థానిక రాక్ సిరామిక్ ఉద్యోగులు, కార్మికులు కాకినాడ బీచ్ పరిస రాలు పరిశుభ్రతలో పాల్గొన శనివారం శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీకి చెందిన వివిధ విభాగాల హెడ్స్ టి.నిరజ్‌కుమార్, వినోద వాసుదేవ, చెల్లదురై, రాజిందర్ సింగ్ మాన్, డాక్టర్ శేషగిరిరావు, నటరాజ్, వెంకటేశ్వర రావు, బాలాజీ, విజిఎస్.కుమార్ పాల్గొన్నారు.

బిజెపి నేతలను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - యానాం

రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్‌పి కార్యాల యంలో ఫిర్యాదు చేశారు. ప్రతిపక్ష నేతపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని, ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ భద్రతపై నిఘా ఉంచాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మల్లాడి సత్తిబాబు, మల్లాడి బీరాస్వామి, దున్నా చక్రవర్తి, లంక బంగారం, కెఎస్ఆర్.చౌదరి, గణేష్, శంకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా పెరవలి ప్రాజెక్టు పరిధిలోని తాడిపర్రు అంగన్‌వాడీ కేంద్రలో సిడిపిఒ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో అందించే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంటి పిల్లలకు ఒకే రకమైన ఆహారం కాకుండా రోజుకో విధంగా పెట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, ఎంపిటిసి సభ్యులు వెంకటేశ్వరరావు, ఎఎన్ఎం శివపార్వతి, ఎంఎల్‌హెచ్‌పి ప్రశాంతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కామరాజుపేటలో ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కామరాజుపేట గ్రామంలో అంగన్వాడి కేంద్రం -121 నందు పోషకాహార మసోత్సవాలను అంగన్‌వాడీ కార్యకర్త ఎం.మాలతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎసి డిపిఒ పి.వరలక్ష్మి హాజరై మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవాలని వివరించారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, బాలల హక్కులు, ఫోక్స్ చట్టం గురించి లింగ వివక్షత గురించి వివరించారు. రక్తహీనత, వ్యక్తిగత పరిసరాలు పరిశు భ్రత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు కె.సుబ్బలక్ష్మి, టి.శ్రీదేవి, ఎం.వీరలక్ష్మి, ఎం.వెంకటలక్ష్మి, లక్ష్మీకుమారి, గర్భిణులు పాల్గొన్నారు.

పాలకుల తీరు... ప్రజల బేజారు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పాలకుల తీరు ప్రజలకు అంతుబట్టడం లేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిందంటూ ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్న విషయం విధితమే. అయితే గడిచిన 100 రోజుల్లో సామాన్యులకు ప్రభుత్వం అందించిన చేయూత నేతి బీర చందంగా ఉందనే విమర్శలున్నాయి. టిడిపి ప్రకటించిన సూపర్ 6 ఇప్పటికీ ఆచరణలో అమలుకు నోచుకోలేదు. ఉచిత ఇసుక విధానంపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. ఇసుక టన్ను ధరతో పాటు రవాణా ఛార్జీలు కలిపి లెక్కిస్తే గత ప్రభుత్వం పంపిణీ చేసిన ధరకు స్వల్ప వ్యత్యాసం ఉండటమే ఈ దుస్థితికి కారణం. గత ప్రభుత్వం హయాంలో ఇసుక కొరత కారణంగా నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైంది. దీంతో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న 26 రకాల వృత్తుల వారికీ జీవనోపాధి కష్టతరమైంది. ఈ పరిస్థితుల్లో నూతన ప్రభుత్వంపై నిర్మాణ రంగంలోని వివిధ వర్గాలు అనేక ఆశలు పెట్టుకున్నాయి. ప్రభుత్వ ప్రకటనతో ఆ ఆశలన్నీ ఆవిరయ్యాయి. తాజాగా ఇసుక బుకింగ్‌కు క్యూలైన్‌లో పడిగాపులు కాయాల్సి వస్తుందని నిర్మాణదారులు, కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు భరోసానిచ్చే సంక్షేమ బోర్డు పునరుద్ధరణను కూటమి ప్రభుత్వమూ పట్టించుకోలేదనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇసుక పాలసీ నేటికీ సరిగా లేకపోవడంతో వారు ఉపాధి దూరమయ్యారు. గత ప్రభుత్వం భవన నిర్మాన సంక్షేమ బోర్డును పూర్తిగా అటకెక్కించింది. బోర్డును నమ్ముకుని జిల్లాలో వేలాది మంది కార్మికులు ఆధారపడి ఉన్నారు. పిల్లల పెళ్లిలు, ప్రమాదాల్లో గాయపడిన వారు, మరణించిన కార్మికుల కుటుంబాలు క్లెయిమ్‌ల పరిష్కారం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయి. కాని కూటమి ప్రభుత్వం ఇవేమీ పట్టనట్టు వ్యవహరించడపై ఆ రంగం కార్మికుల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం అవుతుంది.

వార్డెన్లకు.. అప్పుల తిప్పలు

విద్యా సంవత్సరం ప్రారంభమైన 3 నెలలు గడుస్తున్నా జిల్లాలో సంక్షేమ హాస్టళ్ల బిల్లులు చెల్లింపులో నిర్లక్ష్యం వెంటాడుతోంది. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టవార్డెన్లు అప్పుల తిప్పలతో అవస్థలు పడుతున్నారు. గడిచిన నెల రోజులలో నిత్యావసర సరుకుల ధరలు ఘననీయంగా పెరిగాయి. కందిపప్పు కిలో రూ.173కు చేరింది. వంటనూనెల ధరలు నింగిని తాకుతున్నాయి. 20 నుంచి 30 శాతానికి చేరటంతో పామాయిల్ కిలో రూ.100కు చేరింది. చింతపండు ధర రూ.140కి చేరింది. ఉప్పు ధర రూ.5 నుంచి 15కు పెరిగింది. వాటితోపాటు కాయగూరల ధరలు రెండు, మూడు రెట్లు పెరిగాయి. కోడిగుడ్ల ధరలు రూ.7కి చేరాయి. ప్రతి హాస్టల్‌కు సుమారు లక్షరూపాయల బిల్లులు బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితులలో అప్పులు చేసి నిర్వహణ కొనసాగిస్తున్నట్లు వార్డెన్లు చెబుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి త్వరితగతిన బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చిక్కుళ్ళ కేజీ రూ.100 మార్కు దాటేసింది. మిర్చి కేజీ రూ.80కు చేరాయి. వంకాయలు, బీర, ఇతర ఏ రకమైనా కేజీ రూ.60 వెచ్చించాల్సిందే. ఉల్లి కోయకుండానే కన్నీళ్ల తెప్పిస్తోంది. నాణ్యత ఆధారంగా కేజీ రూ.50 నుంచి రూ.70 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. కూరగాయలు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయలేక రైతు బజార్లను వెళ్లిన కొనుగోలు దారులకు నిరాశే మిగులుతుంది. కూరగాయల నాణ్యత లేకపోవటంతో రైతు బజార్ల లక్ష్యం నీరు కారుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి రైతు బజార్లలో నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు దారులు కోరుతున్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళులు

సిపిఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి పార్టీలకు అతీతంగా ఘన నివాళు లర్పించారు. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ ఏచూరి మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యాన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సంస్మరణ సభలకు వివిధ పార్టీల నుంచి ప్రతినిధులు హాజరై నివాళు ర్పించారు. 50 సంవత్సరాల ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

యానాం వార్తలు

రీజెన్సీ పరిశ్రమ ప్రారంభానికి సహకరించాలి...

ప్రజాశక్తి - యానాం

రీజెన్సీ భారీ టైల్స్ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతుల విషయంలో స్థానిక నాయకత్వం సహక రించాలని యానాం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఈలప్రోలు విష్ణు వర్ధనరావు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సుమారు 12 ఏళ్లపాటు మూసివేసిన ఫ్యాక్టరీని తిరిగి తెరిచేలా రీజెన్సీ సంస్థ ఎండి డాక్టర్ జిఎన్.నాయుడు ఆధ్వర్యంలో సుమారు రూ.20కోట్ల పెట్టుబడి పెట్టి మళ్లీ ప్రారంభ దశకు తీసుకు వచ్చారన్నారు. అయితే ఇక ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్న దశలో పుదుచ్చేరి ప్రభుత్వం నుంచి వివిధ శాఖల నుంచి అనుమతులు రాకపోవడంతో ఫ్యాక్టరీని ప్రకాశం జిల్లాకు తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఈ దశలో ఏర్పడతున్న అడ్డంకులును అధిగమించేలా యానాం పూర్వవైభవానికి రీజెన్సీ మళ్లీ తెరిచేలా అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

పరిశుభ్రతతో మెరుగైన వాతావరణం

ప్రజాశక్తి - యానాం

తీర ప్రాంతాన్ని పరిశుభ్రతగా ఉంచడం ద్వారానే జీవవైవిధ్యాన్ని కాపాడవచ్చునని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా స్థానిక రాజీవ్ బీచ్‌లో ఓషన్ సొసైటీ ఆఫ్ ఇండియా, రామచంద్రపురం కృత్తిగంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేడియో అల 90.8 ఎఫ్ఎం కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సముద్రంలో జీవరాసుల మధ్య జీవవైవిధ్యాన్ని కాపాడవచ్చన్నారు. ఓషన్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్, ఆర్ఎఒ ఆర్.మునిస్వామి, కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడాపోటీలు

ప్రజాశక్తి - కరప, సామర్లకోట, తాళ్లరేవు

మండలంలోని గొర్రిపూడి జడ్‌పి ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా కారులు ఎంపిక పోటీలు ప్రారంభం అయ్యాయి. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో వాలీబాల్, కబడ్డీ పోటీలకు సంబంధించి క్రీడాకా రులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌ఒ కె.బుల్లికృష్ణవేణి, పాఠశాల హెచ్ఎం అడబాల కాశీ విశ్వేశ్వరరావు, ఎస్ఎంసి ఛైర్మన్ దేపాటి నాగభద్రకాళి దుర్గప్రసాద్, ఎంపిటిసి సభ్యులు యనమదల దొరబాబు, పుణ్యమంతుల అన్న వరం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే సామర్లకోట మండలంలో జరిగిన క్రీడాపోటీల్లో 2వ రోజు 250 మంది విద్యార్థినులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను స్కూల్ గేమ్స్ సామర్లకోట ఇన్‌ఛార్జ్ ఎం.వెంకటేశ్వర్లు, ఎంఇఒలు శివరామకృష్ణ, పుల్లయ్య అభినం దించారు. స్థానిక జడ్‌పి బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన 29 మంది విద్యార్థులు నియోజకవర్గ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని హెచ్ఎం యు.మీనామాధురి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే తాళ్లరేవు మం డలం జార్జిపేటలోని సెయింట్ జోసెఫ్ పాఠశా లలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీ లను నిర్వహించారు. ఈ సందర్భంగా అం డర్-14, అండర్ 17 బాలురకి సంబం ధించి అథ్లెటిక్స్, కోకో, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డి, యోగ, చెస్ పోటీలు ప్రశాంతంగా జరిగాయి.

ఢిల్లీ సిఎం అతిషికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కాకినాడ

ఢిల్లీ నూతన సీఎంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అతిషికి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శు భాకాంక్షలు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కన్వీనర్ నరాల శివ, రాష్ట్ర అధికార ప్రతినిధి కాళ్ళూరి మృష్ణమోహన్ మాట్లాడుతూ అరవింద్ క్రేజీవాల్‌పై సిబిఐ మోపిన అక్రమ కేసును త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పును కోరేందుకు ఆయన రాజీనామ చేశారని అన్నారు. ఎన్నికల అనంతరం ఆయనే తిరిగి సీఎంగా బాధ్యతలు చేపడతారని తెలిపారు. క్రేజీవాల్ రాజీనామా అనంతరం ఆయనకు న్యాయపోరాటంలో మద్దతుగా నిలిచిన సహచర మంత్రి అతిషిని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ శాసనసభ పక్షం నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అతిషికి శు భాకాంక్షలు తెలిపారు.

మాజీ సీఎం జగన్ దిష్టి బొమ్మ దహనం

ప్రజాశక్తి - జగ్గంపేట

తిరుమలలో ప్రసాదాన్ని కల్తీమయం చేయ డాన్ని నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు శనివారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశాయి. తిరు పతి లడ్డు ప్రసాదాన్ని జగన్ అప విత్రం చేస్తారంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా వ్యవహరించిన జగన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైసిపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు దొడ్డ శ్రీను, మొగిలి గంగాధర్, ఉప్పలపాడు శ్రీను పాల్గొన్నారు.

1,400 మంది లబ్ధిదారుల ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోలార్ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి 14 వందల మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఎఇ పి.రమేష్‌కుమార్ చెప్పారు. శనివారం బలుసుల్ పేట, ఇందిరా కాలనీ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి విద్యుత్ వినియోగదారులకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో 1400 కుటుంబాలను ఎంపిక చేసినట్టు చెప్పారు. ఈ నెలాఖరుకల్లా 14 వందల కుటుంబాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు చెప్పారు. వీరందరికి కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో సోలార్ విద్యుత్ పరికరాలతో కంపెనీ ప్రతినిధులు విచ్చేసి వాటిని అమర్చి వెళతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మేన్‌లు శ్రీనివాసు, వీరేంద్ర పాల్గొన్నారు.

ఆహార విక్రయ కేంద్రాలను తనిఖీ చేయాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

నగరంలోని ఆహార పదార్థాల విక్రయ, తయారీ కేంద్రాల్లో తనిఖీలు చేయాలని ఫుడ్ కమిటీ సభ్యులను కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మూడు ఫుడ్ కమిటీల ప్రగతిని సమీక్షించారు. ఇప్పటివరకు చేసిన తనిఖీలపై ఆరా తీశారు. కొన్ని హోటళ్ల ,, ఆహార విక్రయ కేంద్రాల్లో అపరిశుభ్ర పరిస్థితులు, కొన్ని చోట్ల అపరిశుభ్ర ఆహార పదార్థాల వినియోగం జరుగుతునట్టు గుర్తించామని సభ్యులు తెలిపారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటివి పునరావృతం చేస్తే సంబంధిత కేంద్రాలను మూసివేయిస్తామన్నారు. నగరంలోని ప్రతి హోటల్, ఇతర ఆహార తయారీ, విక్రయ కేంద్రాల నిర్వాహణదారులు పరిశుభ్రమైన తాజా పదర్థాలు విక్రయించాలని సూచించారు. తనిఖీల సంఖ్యను, శ్యాంపిల్స్ సేకరణ కూడా పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎ.వినూత్న, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వి.రుక్మయ్య, శానిటరీ సూపర్‌వైజర్ ఇంద్రగంటి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

33శాతం రిజర్వేషన్ల పట్ల హర్షం

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వాడ్రేవు వీరబాబు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల టిడిపి కార్యాలయంలో కృతజ్ఞతగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వైసిపి ప్రభుత్వంలో 22 శాతం మాత్రమే ఉండేదని, కూటమి ప్రభుత్వంలో అది 33 శాతానికి పెరగడం హర్షనీయమని నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, కట్ట త్రిమూర్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పితాని హేమలత, మల్లాడి వరదరాజు, గంజా సూరిబాబు, సంగాడి కామేశ్వరరావు,లంకె నూకరాజు, కుడిపూడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నియోజవర్గ స్థాయి పోటీలకు 68 మంది విద్యార్థులు

ప్రజాశక్తి - పెరవలి

మండలం ఖండవల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన మూడో రోజు ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ కమ్ సెలక్షన్స్‌లో 68 మంది విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండ్-17 బాలికల విభాగంలో కబడ్డీ -6, ఖో ఖో-9, చెస్-1, అండర్-14 బాలికలు విభాగం కబడ్డీ-8, ఖోఖో-9, యోగా-2, పరుగు పందెం-2, అండర్-17 బాలుర విభాగం కబడ్డీ-3, ఖోఖో-9, పరుగు పందెం-1, అండర్-14 బాలురు విభాగంలో కబడ్డీ - 6, ఖోఖో-9, చెస్-1, పరుగు పందెం-2 ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ఇసుక తవ్వకాలు, ఆక్వా అనుమతులపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

ఆక్వా చెరువులు ఇసుక తవ్వకాలపై జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ , జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి కాలుష్య నియంత్రణ మండలి, జల వనరుల శాఖ, మత్స్యశాఖ, రెవెన్యూ తహశీల్దార్లతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మల్కిపురం, సఖినేటిపల్లి మామిడికుదురు మండలాల్లో ఇసుక తవ్వకాలు, ఆక్వా చేపల రొయ్యలు చెరువులు అనుమతులు పొందాయా లేక అక్రమంగా నిర్వహిస్తు న్నారా అనే అంశాలను రెవెన్యూ , సర్వే, సచివాలయ మత్స్య సహాయకులు మత్స్య, జలవనరుల శాఖ సిబ్బంది బందంతో గుర్తించి స్పష్టమైన నివేదికలను సమర్పిం చాలని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ మూడు మండలాలకు చెందిన బందాలు విచారణ అనంతరం నింపిన ప్రొఫార్మా నివేదికలను క్షుణ్ణంగా ఉండాలన్నారు చెరువులకు ఇసుక తవ్వకాలకు అనుమ తులు ఉన్నది లేనిది చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించా లన్నారు. సర్వే నెంబరు, విస్తీర్ణం, భూమి సహజ స్థితి, నీటి వనరు తాజా నీరు, సముద్రపు నీరు, ఇన్‌లెట్, అవుట్ లెట్ అంశాలపై ప్రత్యేక దష్టి సారించి నివేదిక రూపొందించాలన్నారు. కార్యక్రమం లో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్ సందీప్ రెడ్డి, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

24న జాబ్ మేళా

నిరుద్యోగ యువత కోసం ఈనెల 24న వికాస జిల్లా సంస్థ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ శని వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ నందు వికాస అవుట్సోర్సింగ్ సంస్థ జిల్లా కార్యాలయము నందు జాబ్ మేళా నిర్వహిస్తారన్నారు. జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని వికాస సంస్థ జిల్లా మేనేజర్ గోళ్ల రమేష్ విజ్ఞప్తి చేశారు.

పోషక విలువలతో కూడిన భోజనం అందించాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం కింద పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పోషక విలువలతో భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిధిలోని బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంప్రదాయాలు, విద్యార్థుల ఇష్టా ఇష్టాలు, అభీష్టాలు, ఆహార అలవాట్ల ప్రకారం భోజనం ఏర్పాట్లకై ప్రభుత్వం సంకల్పించిందన్నారు. పిల్లలందరూ ఇష్టపడి భోజనం చేసేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన ఏర్పాట్లు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పోషకాహార లోపాన్ని నివారించడానికి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లలమధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో పలు మార్పులు వచ్చాయన్నారు. విద్యా బోధనతో పాటు పాఠశాల నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్ ఇంప్రూవ్మెంట్, వాటర్ సదుపాయం, హ్యాండ్ వాష్ ప్రక్రియ వంటి అంశాలపై కూడా ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యాహ్న బడి భోజనం ఏర్పాట్లను తొలుతగా ఆయన పరిశీలించారు. సిలబస్ ఏ మేరకు పూర్తయింది ఆరా తీసి, లైబ్రరీ సదుపాయం గూర్చి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వివిధ విభాగాలను ఆయన పరిశీలన చేసి ఉపాధ్యాయులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో డిఇఒఎం.కమల కుమారి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జి.వేమవరంలో గణపతి నిమజ్జనం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

జి.వేమవరం గ్రామ పంచాయతీ పరిధిలో కాల్వగట్టు లక్ష్మీగణపతి దేవాలయం వద్ద 22న భారీ ఊరేగింపులతో గణపతి నిమజ్జనం నిర్వహిస్తునట్లు ఆలయకమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతంచేయాలని చోడిశెట్టి రాంబాబు తదితరులు కోరారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామంలో అంగన్‌వాడీ వర్కర్‌గా పనిచేస్తున్న వీర వేణి ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైంది. రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. దీనికి స్పందించిన ప్రాజెక్టు అంగన్వాడీలు మానవతా దక్పథంతో తమ వంతు సాయంగా రూ. 50 వేలు, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తం రూ.75 వేలు సిఐటియు మండల కన్వీనర్ మేడిశెట్టి దుర్గమ్మ చేతుల మీదగా శనివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వీర లక్ష్మి, నాయకులు సూర్యకుమారి, దుర్గ, జహీరా, భవాని, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

4వ వార్డులో రోడ్డు పనులకు శంకుస్థాపన

పట్టణంలోని4 వార్డులో రూ.30 లక్షల 90 వేలతో నిర్మించే రోడ్డుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ నిధులతో నిర్మించనున్నారు. ఎన్‌డిఎ కూటమి పాలనలో రామచంద్రపురం నియోజకవర్గాన్ని స్వర్ణ రామచంద్రపురం గా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ప్రజా ప్రతినిధులుఅధికారులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు అవగాహన

కొత్తపేట: స్థానిక శతాబ్ది డిగ్రీ కళాశాల్లో ప్రిన్సిపల్ కట్టా నాగమోహన్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ జి.సురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత క్రమశిక్షణ సచ్చీలత ఎంతో అవసరమని ఆయన సూచించారు. విద్యార్థినులు కుటుంబీకులకు ముఖ్యంగా తల్లిదండ్రులకు చెప్పకుండా ఎక్కడికి వెళ్ళద్దని ఎవరిని నమ్మొద్దని అన్నారు అలాగే అబ్బాయిలు ఈవ్‌టీజింగులు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశ్వరరావు, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉండి ఎంఎల్‌ఎపై చర్యలకు డిమాండ్

రాజోలు: ఏలూరుపాడులో అంబేద్కర్ ఫ్లెక్సీని ఎంఎల్ఎననే గర్వంతో తొలగించిన ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత చైతన్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాజోలు పట్టణంలో దళిత చైతన్య వేదిక నాయకులు మాట్లాడుతూ సున్నితమైన విషయాలను సున్నితమగా పరిష్కరించే విధంగా ఉండి ఎంఎల్ఎ ప్రవర్తించాల్సింది పోయి సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా దుందుడుకుగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో బత్తుల మురళీకృష్ణ, బత్తుల జనార్ధనరావు, చిలకపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు కాకినాడ కాపురస్తులు (లేటు) బోరా రాంబాబు గారి కుమారుడు బోరా సత్యనారాయణ గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు ది.14-09-2024వ సం॥ము తేదీన మధ్యాహ్నం సుమారు 2గంటల ప్రాంతంలో కాకినాడ పట్టణ, శారదాంబ గుడి నుండి తన ఇంటికి ముత్తా గోపాలకృష్ణ ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా ఎ.పి.39. హెచ్.యు. 9961 అను నెంబరు గల ద్విచక్ర వాహనముపై వచ్చు చుండగా సదరు ముత్తా గోపాలకృష్ణా ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపములో 1) ది. 15-02-2019 తేదీ గల అనగా నాక్లయింటు, బోరా అప్పాయమ్మ వగైరాల వద్ద క్రయం పొంది, కాకినాడ సబ్ రిజిష్టారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.**1691/2019** గల ఒరిజినల్ దస్తావేజు మరియు 2) ది. 24-03-1980 తేదీ గల అనగా జువ్వా తోటమ్మ గారు వ్రాయించి, కాకినడ సబ్ రిజిష్టారు వారి ఆఫీసులో వీలునామా దస్తావేజు నెం. **75/1980** గల ఒరిజినల్ దస్తావేజు గల బ్యాగు పడిపోయినది. కావున సదరు బ్యాగ్ ఎవరికైనా దొరికిన ఎడల ఈ దిగువ చిరునామలో అందజేసి ఎడల వారికి తగిన పారితోషకం ఇవ్వబడును. మరియు సదరు దస్తావేజులను పురస్కరించుకొని, నా క్లయంటు పరోక్షమున ఎవరు ఎటువంటి వ్యవహారములు చేసిననూ అవి చెల్లనేరవు అని, అట్లు జరిపిన వారు నష్టపోవుదురు అని తెలియజేయడమైనది.

ఎమ్.రామమోహనరావు
అడ్వకేట్, డో.నెం. 5-2, సాయినగర్
ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ (మం)
కాకినాడ, సెల్.9848876432

సర్టిఫికెట్స్ పడిపోయినవి

వాసిరెడ్డి విష్ణుశివ చక్రధర్, S/o. సత్యానందంకు చెందిన డిగ్రీ, ఇంటర్‌మీడియట్ మరియు పదవ తరగతి మార్క్ లిస్ట్‌లు ఇంటివద్ద నుండి సర్పవరం జంక్షన్ నందు జిరాక్స్ షాపునకు ది. 10-09-2024వ తేదీన తీసుకొని వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్ నందు తెలియపరచవలెను.

అడ్రస్: వాసిరెడ్డి విష్ణు శివచక్రధర్
S/o. వాసిరెడ్డి సత్యానందం
డోర్ నెం.3-71, ధూళిపూడి వారి వీధి
సర్పవరం, కాకినాడ రూరల్ మండలం
కాకినాడ, కాకినాడ జిల్లా-533005
సెల్: 75695 43326

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 116/2022, O.S. 208/2021

Between:

శ్రీ రుద్రం అప్పారావు ...*DHr*

AND

శ్రీమతి నందూరి నూకమ్మ, W/o. నారాయణరావు, హిందూ, స్త్రీ, వయస్సు 57 సం॥లు, డో.నెం. 2-45, సా॥ కూనవరం, సీతానగరం మండలం, తూ॥గో॥జిల్లా, RJY JCJC. ...*JDr*

యి నెంబరు డిక్రీ బాకీ వసూలుగాను దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. **01-11-2024**వ తేదీన **ఉదయం 10.30** ని॥ లగాయితు శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుగును. కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, కోరుకొండ సబు రిజిస్ట్రీ, కూనవరం గ్రామ పంచాయతి తాలూకు ఆర్.ఎస్. నెం. 97/4, డోర్ నెం. 2-45 కలిగిన 244 చ॥గజములలో గల ఆర్‌సిసి డాబా యిల్లునకు హద్దులు.

తూర్పు: పంచాయతి రోడ్డు, **దక్షిణం:** ఐల నరసింహారావు గారి స్థలం. **పడమర:** మసిముక్కుల ఏడుకొండలు గారి స్థలం. **ఉత్తరం:** నల్లమిల్లి చక్రమ్మ గారి యిల్లు.

యీ హద్దుల మధ్య 244 చ॥గజముల స్థలమున్నూ, అందులోని ఆర్‌సిసి డాబా యిల్లు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, పై కప్పు ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, ఎలక్ట్రికల్ సర్వీసు మరియు యీజిమెంటరీ హక్కులతో సహా.

DHr Value: Rs. 3,00,000/-
Amina Value: Rs. 10,00,000/-
Sub Registrar Value: Rs. 8,06,080/-
JDr Value: Not furnished

గర్రే శ్రీనివాసరావు
DHr తరపు న్యాయవాది
కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
సెల్: 99122 11555

రాజమహేంద్రవరం
20-9-2024

మహారాశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

IANO.562/2024 in O.S.No.321/2024

Between:

మేడపాటి చిరంజీవిరెడ్డి, S/o. కృష్ణారెడ్డి, 73 సం॥లు, వ్యాపారం మరియు వ్యవసాయం,డోర్‌నెం.3-78, కోటిపల్లి, కె.గంగవరం మండలం, రామచంద్రపురం JCJC.

(the suit filed by plaintiff in representative capicity on his behalf and on behalf at general body at creditors also)

... **పిటీషనర్,వాది**

And

1. శివకవి సుబ్బారావు, S/o.తాతయ్య లింగం, 70సం॥లు, వ్యాపారం,డోర్‌నెం.2-42,భవాని స్వీట్‌స్టాల్,ఉచ్చిలి,ఆత్రేయపురం మండలం, కొత్తపేట JCJC.
2. మంత్రమూర్తి రాజశ్రీ, W/o.రాజా, D/o.శివకవి సుబ్బారావు, 37సం॥లు,హౌస్‌వైఫ్, డోర్‌నెం.2-46,ఉచ్చిలి, ఆత్రేయపురం మండలం, కొత్తపేట JCJC.

...రెస్పాండెంట్లు,ప్రతివాద్లు

Notice under section 53 transfer of property Act

1వ ప్రతివాది, 2వ ప్రతివాదితో కలసి దావా తాలూకు ప్లయంటు షెడ్యూలు ఆస్తిని మోసపూరితముయిన దురుద్దేశ్యంతోనూ మరియు 1వ ప్రతివాది యొక్క Creditors ని మోసం చేసే ఉద్దేశ్యంతో శెటిల్‌మెంట్ దస్తావేజు నెం.3524/2023 గా SRO ద్రాక్షారామంలో దివి.23-09-2023న సదరు శెటిల్‌మెంట్ దస్తావేజును సృష్టించినారు.

కావునా సదరు దస్తావేజును రద్దు చేయించమని మరియు సదరు బదిలీలు Creditors కు బైండ్‌కావని డిక్లేర్ చెయ్యమని సదరు దావాను వాది దాఖలు చేయడమైనది. కావున సదరు 1వ ప్రతివాది అయిన శివకోటి సుబ్బారావు గారి యొక్క ఋణదాతలు ఎవరైనా ఉన్నచో దివి.27-09-2024న ఉదయం 10.30ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయముగా గాని లేని ఎడల మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని శ్రీ కోర్టు వారి ఎదుట తెలియజేసుకోవలెను.

SCHEDULE

District : Dr.B.R. Ambedkar Konaseema Sub-Registry: DraksharamaMandal : K. GangavaramVillage : KotipalliIn Kotipalli village, In Kotipalli Grampanchayat Area, In R.S. No.51-2B, In 4th block, removed bearing Door No. 3-79, at present vacant site nearly an extent of 407.88 Sq. yards, bounded as follows;

1st Item:-
East : 33-0 Feet-House belongs to Mutukumilli Bhaskara Rao
West : 33-0 Feet - House belongs to Govindaraju Subba Rao
North: 87-0 Feet-2nd Item
South: 87-0 Feet - Site belongs to Govindaraju Subba Rao and othersIn the above stated boundaries an extent of 319 Sq. Yards of vacant site.

2nd Item:-
East : 20-0 Feet - House belongs to Vakkalanka Babu Rao in some extent, and 1st Item some extent
West : 20-0 Feet - Joint Way and House belongs to Govindaraju Subba Rao
North: 40-0 Feet House belongs to Medapati Chiranjeevi Reddy
South: 40-0 Feet 1st Item

In the above stated boundaries an extent of 88.88 Sq. Yards of vacant site. In the above stated boundaries the 1st and 2nd items, totally an extent of 407.88 Sq. Yards of vacant site, and all other easement rights there on.

వాయిదా తేదీ: **27-09-2024**
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
శ్రీ టి.వి.నారాయణరెడ్డి
శ్రీ పి.సంపత్‌రావు
అడ్వకేట్స్, రామచంద్రపురం